A1TV NEWS

APTEL 2023/16425

# నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నూతనంగా ప్రారంభించబడి అత్యంత ప్రజాదరణ పొందుతున్న తెలుగు దినపత్రిక ఆంధ్రప్రగతిలో పనిచేసేందుకు ఉత్సాహవంతులైన పాత్రికేయులను ఆహ్వానిస్తున్నాము. జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను. (కొత్తవారికి అవకాశం కల్పించబడును)

సెల్: 8121133006
9494220260

ప్రతి అక్షరం ప్రజాహితం ఆంధ్రప్రగతి తెలుగు దినపత్రిక

సంచిక :01 సంపుటి : 99 గురువారం అక్టోబర్ 19 - 2023 పేజీలు 4. వేల :4 /

## 'నిజం గెలవాలి' పేరుతో ప్రజల్లోకి.- నారా భువనేశ్వరి

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 18: ఆంధ్రప్రదేశ్‌లో వరుసగా పార్టీ కార్యక్రమాల నిర్వహణకు తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగా 'నిజం గెలవాలి' పేరుతో పార్టీ అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రజాక్షేత్రంలోకి వెళ్లనున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వచ్చే వారం నుంచి రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భువనేశ్వరి పర్యటించనున్నారు. చంద్రబాబు అరెస్టు కారణంగా ఆవేదనతో మృతి చెందిన కుటుంబాలను ఆమె పరామర్శించనున్నారు. వారానికి కనీసం రెండు మూడు చోట్ల భువనేశ్వరి పర్యటనలు ఉండేలా పార్టీ వర్గాలు ప్రణాళిక సిద్ధం చేశాయి. చంద్రబాబు అరెస్టుతో ఆగిన భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని పార్టీ నిర్ణయం తీసుకుంది. భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా చంద్రబాబు స్థానంలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జనంలోకి వెళ్లనున్నారు. యువగళం పాదయాత్రకు విరామం ప్రకటించిన లోకేశ్.. చంద్రబాబు జైలు నుంచి రాగానే పాదయాత్రను కొనసాగించనున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. అప్పటివరకు భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని లోకేశ్ చేపట్టనున్నారు. ఈ మేరకు పార్టీ కార్యక్రమాల నిర్వహణ, సమీక్షపై నాలుగైదు రోజుల్లో పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరగనుంది.



## దసరా సెలవుల్లో మార్పులు

: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దసరా సెలవులలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. దసరా సెలవులను మార్పు చేస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.

ఏపీలో విజయదశమి సెలవులను మార్చివేసింది. మొదట ఈ నెల 23వ తేదీన అంటే సోమవారం రోజున అధికారిక సెలవు దినంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది.కానీ ఆ నిర్ణయాన్ని పూర్తిగా మార్చేసింది. తాజాగా 23 మరియు 24వ తేదీ అంటే సోమవారం మరియు మంగళవారం రెండు రోజులపాటు సెలవు ప్రకటిస్తూ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఈ రెండు రోజులపాటు ప్రభుత్వ కార్యాలయాలు మూతపడనున్నాయి. ఏపీలో ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలో అక్టోబర్ 14 నుంచి దసరా సెలవులు ప్రారంభం అయ్యాయి. ఈనెల 24వ తేదీ వరకు ఈ దసరా హాలిడేస్ కొనసాగనున్నాయి. స్కూలు తిరిగి ఈనెల 25వ తేదీన తెచ్చుకుంటాయి



## టిడిపి నేతలపై పెట్టిన అక్రమకేసులను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం.

దఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 18: ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ ను టీడీపీ నేతల బృందం కలిసింది. చంద్రబాబు అరెస్ట్ అంశంతో పాటు రాష్ట్రంలో చోటు చేసుకున్న పరిణామాలను గవర్నరుకు తెలుగు తమ్ముళ్లు వివరించారు. 17%గా%పై కీలక వాదనలు జరిగిన క్రమంలో గవర్నర్ తో టీడీపీ నేతల భేటీ కీలక పరిణామమనే చెప్పవచ్చు.. చంద్రబాబు కేసులపై గవర్నర్ ఇప్పటికే ఆరా తీశారనే ప్రచారం కొనసాగుతుంది. 17%గా% నిబంధనను ప్రభుత్వం గాలికి వదిలేసిందనే అంశాన్ని గవర్నర్ కు టీడీపీ శ్రేణులు తెలిపారు. చంద్రబాబుపై పెట్టిన కేసులేంటీ..? అందులోని వాస్తవాలేంటి..? అనే అంశాన్ని టీడీపీ నేతలు గవర్నర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపీ టీడీపీ చీఫ్ అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ తీరు.. చంద్రబాబుపై అక్రమ కేసుల విషయాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. 50 పేజీల నివేదికని గవర్నర్ కు సమర్పించాం.. ఏపీలో జరుగుతోన్న పరిణామాలపై నివేదికలు తెప్పించుకుని.. కేంద్రానికి నివేదించాలని గవర్నర్ ను కోరామని ఆయన చెప్పారు. ప్రజావేదిక కూల్చివేత నుంచి మొదలుకుని ఇప్పటి వరకు జరిగిన పరిణామాలను వివరించామని అచ్చెన్న అన్నారు. చంద్రబాబు సహా టీడీపీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని ఆయన పేర్కొన్నారు. ఎలాంటి ఆధారాల్లేకుండా కేసులు పెడుతున్నారని ఆధారాలతో సహా గవర్నరుకు వివరించామన్నారు. చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి.. జైల్లో బంధించిన తీరును గవర్నర్ నజీర్ కు వివరించామని అచ్చెన్నాయుడు చెప్పారు. ముందు అరెస్ట్ చేసి.. ఆ తర్వాత ఆధారాలు సేకరిస్తామని సీఐడీ చేస్తున్న సిగ్గులేని వాదనలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం చంద్రబాబుపై పెట్టిన స్కిల్, ఐఆర్ఆర్, ఫైబర్ నెట్ కేసుల్లో ఎలాంటి తప్పిదాలు జరగలేదని వివరించాం.. ఈ మూడు కేసులపై టీడీపీ వేసిన పుస్తకాలను గవర్నరుకు అందించాం అని ఆయన తెలిపారు. తన పరిధి మేరకు ఎంత వరకు చర్యలు తీసుకోవాలో అంత వరకు తీసుకుంటామని గవర్నర్ అబ్దుల్ నజీర్ సానుకూలంగా స్పందించారు.. ఈ కేసు మొత్తం అంశాలన్ని తనకు తెలుసని గవర్నర్ చెప్పారు. కోర్టు పరిధిలో ఉన్న అంశం గురించి ఇంత కంటే ఎక్కువ మాట్లాడనని గవర్నర్ అన్నారు అని అచ్చెన్నాయుడు చెప్పుకొచ్చారు





## ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు.

ఆంధ్ర ప్రగతి తాడేపల్లి అక్టోబర్ 18: రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు సత్వరం అందుతున్నాయని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రతి ఇంటినీ జల్లెడ పట్టి మెరుగైన వైద్యం అందించేలా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఆరోగ్య సురక్ష ద్వారా ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్య సాధనే ప్రభుత్వ ధ్యేయమని సీఎం జగన్ గుర్తు చేశారు. ఆరోగ్య సురక్ష క్యాంపులతో రక్తహీనత, పౌష్టికాహార లోపం ఉన్న వారిని ప్రత్యేకంగా గుర్తించి వైద్యం అందిస్తున్నట్లు పేర్కోన్నారు. ప్రజారోగ్య సమస్యలకు ఆరోగ్య సురక్ష క్యాంపులు అండగా నిలుస్తున్నాయని హర్షం వ్యక్తం చేశారు. సీఎం క్యాంపు కార్యాలయంలో స్త్రీ శిశు సంక్షేమ శాఖపై సీఎం జగన్ బుధవారం నాడు ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ సురక్ష క్యాంపుల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపంతో గుర్తించిన చిన్నారులకు పౌష్టికాహారం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అవసరమైనంత కాలం మందులు ఇచ్చే బాధ్యతను ఆరోగ్యశాఖ తీసుకుంటుందన్నారు.

4

# ఓట్ల తొలగింపుపై వైసీపీ టిడిపి రగడ.

ఆంధ్ర ప్రగతి అమరావతి అక్టోబర్ 18: ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలకు సుమారు ఏడాది సమయం ఉంది. అప్పుడు అధికార వైసీపీ–టీడీపీ ల మధ్య ఓట్ల పంచాయితీ షురూ అయ్యింది. రాష్ట్రంలో వెలుగుచూస్తున్న దొంగ ఓట్ల వ్యవహారంపై ఎన్నికల సంఘానికి పోటాపోటీగా ఫిర్యాదు చేసుకున్నారు.ఓట్ల తొలగింపుపై నాలుగు నెలల క్రితం నుంచే తెలుగుదేశం పార్టీ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలు ఎవరికి వారే రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలుస్తున్నారు. ఆయా పార్టీల తరపున పలు ఫిర్యాదులు చేస్తున్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఓటర్ల జాబితా రీవెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతుంది. అక్టోబర్ 27న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రకటిస్తామని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా ప్రకటించారు. దీంతో గత వారం రోజులుగా నకిలీ ఓట్ల అంశంపై మరోసారి ఎన్నికల సంఘం దృష్టికి తీసుకువస్తున్నారు రెండు పార్టీల నేతలు. గతంలో ఇదే అంశంపై కేంద్ర ఎన్నికల సంఘానికి అధికార విపక్షాల నేతలు పరస్పరం ఫిర్యాదులు చేసుకున్నారు. ఆ తర్వాత ఓట్ల తొలగింపునకు సంబంధించి కొన్ని కీలక నిర్ణయాలు తీసుకుంది రాష్ట్ర ఎన్నికల సంఘం.ముఖ్యంగా అనంతపురం జిల్లా ఉరవకొండ నియోజకవర్గంలో ఓట్ల తొలగింపునకు సంబంధించి అధారాలు బయటపడటంతో పెద్ద ఎత్తున దుమారమే రేగింది. ఈ నేపథ్యంలో ఇద్దరు అధికారులను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేసింది ఎన్నికల సంఘం. ఇలా ఎప్పటికప్పుడు తమకు అందిన ఫిర్యాదులపై ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకుంటుంది. ఈ క్రమంలోనే తాజాగా రెండు పార్టీల నేతలు రెండు రోజుల వ్యవధిలో రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారిని కలిసి వేరువేరు ఫిర్యాదులు ఇచ్చారు.

ఓట్లు తొలగిస్తున్న బీఎల్‌వోలపై చర్యలకు టీడీపీ డిమాండ్

రెండు రోజల క్రితం తెలుగుదేశం పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతల బృందం ఎన్నికల సంఘాన్ని కలిసి ఫిర్యాదు చేసింది. రాష్ట్రంలో ఓట్ల దొంగలు పడ్డారని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ప్రతిపక్ష సానుభూతి పరుల ఓట్లను తొలగించడం.. చీల్చడం కోసం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేసుకున్నారని ఆరోపించారు. వాలంటీర్ వ్యవస్థ ద్వారా ఓటర్ల జాబితాలో అవకతవకలకు పాల్పడుతున్నారని సీఈవోకు ఫిర్యాదు చేశారు తెలుగు దేశం పార్టీ నేతలు. వాలంటీర్లు ఫారం -6,పారం-7 లను ఇష్టానుసారం వాడుతున్నారని సీఈవోకు దృష్టికి తీసుకువచ్చారు. ఒక్కో బీఎల్‌వో నిబంధనలకు విరుద్దంగా పది నుంచి 1000 వరకూ ఫారం %--% 7లను దరఖాస్తు చేస్తున్నారని.. వీరి స్థానంలో దొంగ ఓట్లు సృష్టిస్తున్నారని టీడీపీ ఏపీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆరోపించారు. విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో ఫారం %--% 7 ల ద్వారా ఓట్ల తొలగింపుకు సంబంధించిన పలు ఆధారాలను కూడా ఈసీకి సమర్పించారు టీడీపీ నేతలు. నిబంధనలకు విరుద్దంగా ఫారం %--% 7 లను దరఖాస్తు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

దొంగ ఓట్లపై చర్యలు తీసుకోవాలంటూ సీఈవోని కలిసి వైసీపీ

మరోవైపు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సైతం నకిలీ ఓట్లపై చర్యలు తీసుకోవాలంటూ సీఈవో ను కలిసింది. మంత్రులు వేణుగోపాల్, దాడిశెట్టి రాజాతో పాటు మాజీ మంత్రి కురసాల కన్నబాబు సీఈవోను కలిసి ఫిర్యాదు చేశారు. చంద్రబాబు హయాంలో 60 లక్షల దొంగ ఓట్లను చేర్పించారని ఆరోపించారు. నకిలీ ఓట్లను తనిఖీ చేసి తొలగించాలని ఫిర్యాదు చేశారు. ఒకే వ్యక్తికి రెండు మూడు చోట్ల ఓట్లను నమోదు చేసుకున్న విషయాన్ని ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్లు వైసీపీ నేతలు తెలిపారు. ఆనర్హుల ఓట్లన్నీ తొలగించాలని కోరినట్లు చెప్పారు. రెండు రాష్ట్రాల్లో ఓట్లు ఉండటం, రెండు, మూడు ఓట్లు ఉండటం సమంజసం కాదంటున్నారు వైసీపీ నేతలు.

కొన్నాళ్లుగా ఆంధ్రప్రదేశ్‌లో అధికార, ప్రతిపక్షాల నుంచి రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనాకు ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నాయి. దీంతో వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా పక్కాగా చర్యలు తీసుకునేలా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తున్నారు మీనా. గతంలో కేంద్ర ఎన్నికల సంఘం నుంచి వచ్చిన ఆదేశాలతో డోర్ టూ డోర్ వెరిఫికేషన్ అత్యంత పకడ్బందీగా చేస్తున్నారు. ఓట్ల తొలగింపుపై ఎక్కడెక్కడ ఫిర్యాదులు వస్తున్నాయో అలాంటి నియోజకవర్గాల్లో ఒకటికి రెండుసార్లు వెరిపికేషన్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. ఇదిలావుంటే ఏపీలో అక్టోబర్ 27 న డ్రాఫ్ట్ జాబితా విడుదల తర్వాత నకిలీ ఓట్ల అంశం మరింత ముదిరే అవకాశం ఉంది.

# ఓపెన్ స్కూల్లో ఉన్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను పూర్తి చేయండి.

**-నాడు నేడు క్రింద చేపట్టిన పనులకు ఎక్స్పెండిచర్ బుక్ చేయండి. -అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్.**

ఆంధ్ర ప్రగతి నంద్యాల, అక్టోబర్ 18:
రెండవ విడత మన బడి నాడు నేడు పథకం కింద పనులు చేపట్టి ఖర్చు చేయని మొత్తాలకు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ సంబంధిత ఇంజినీర్లు, ఎంఈఓలను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో నాడు నేడు పనుల ఎక్స్పెండిచర్ బుకింగ్, గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేపై కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. డీఈవో సుధాకర్ రెడ్డి, సమగ్ర శిక్ష సెక్టోరల్ అధికారి లలిత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ రెండవ విడత నాడు నేడు కింద పనులు చేపట్టి 62 ప్రభుత్వ పాఠశాలల్లో ఖర్చు చేయని మొత్తాలకు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని ఎంఈఓ, సంబంధిత



ఇంజినీర్లను ఆదేశించారు. ప్రతి మండలంలో ఖచ్చితంగా 4 పాఠశాలల్లో అన్ని పనులు పూర్తిస్థాయిలో పూర్తి చేసి ఈ నెలాఖరు లోపు విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. పనుల ప్రగతిపై ప్రతి రోజు డిఈ, ఎఈలు పర్యవేక్షించి నివేదికలు ఇవ్వాలన్నారు. నిధులకు కొరత లేదని పనులు నాణ్యతతో చేపట్టి... పూర్తయిన పనులకు ఎప్పటికప్పుడు ఎక్స్పెండిచర్ బుక్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే స్లాబ్ పెండింగ్ ఉన్న 99 అంగన్వాడీ కేంద్రాలలో ఈ నెలాఖరులోపు స్లాబ్ పడేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఓపెన్ స్కూల్లో పెండింగ్ వున్న గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వేను వెంటనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. బడి ఈడు పిల్లల గ్రాస్ ఎన్రోల్మెంట్ సర్వే నమోదుకు సంబంధించి పెండింగ్లో ఉన్న బ్లాక్ టిక్ లను వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో పంచాయతీ రాజ్ ఎస్ఈ రామ్మోహన్, డిఈ, ఎఈలు, ఎంఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమహాలక్ష్మీదేవిగా నేడు దుర్గమ్మ దర్శనం.

ఆంధ్రప్రగతి విజయవాడ ఆక్టోబర్18:
ఇంద్రకీలాద్రి శరన్నవరాత్రుల్లో భాగంగా 4వ రోజైన బుధవారం ఆశ్వయుజ శుద్ధ చవితి నాడు ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత కనకదుర్గమ్మ శ్రీమహాలక్ష్మీదేవిగా దర్శనమిస్తుంది. జగజ్జననీ అయిన శ్రీమహాలక్ష్మీ రూపంలో ఉన్న దుర్గామాత ఈ రోజున ఎరుపు రంగు దుస్తుల్లో భక్తులను సాక్షాత్కరిస్తుంది. యాదేవీ సర్వభూతేషు లక్ష్మీరూపేణ సంస్థితా.అంటే సమస్త జీవుల్లోనూ ఉండే లక్ష్మీ స్వరూపం దుర్గాదేవి.. అని చండీ సప్తశతి చెబుతోంది. కాబట్టి శరన్నవరాత్రుల్లో లక్ష్మీదేవిని పూజిస్తే ఆ తల్లి సర్వమంగళ కారిణిగా ధన ధాన్య ధైర్య విజయ విద్య సౌభాగ్యశసంతాన భాగ్యాలను ప్రసాదిస్తుంది. శ్రీమహాలక్ష్మీ దేవిగా దర్శనమిచ్చే కనకదుర్గమ్మకు నైవేద్యంగా పంచభోగాలైన తామర పేలాల పాయసం చక్రపొంగలి లడ్డు పులిహోర దద్యోజనాలను నివేదిస్తారు.



# శ్రీ ఆంజనేయ కోదండరామ స్వామి దేవస్థానం నూతన ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం.



ఆంధ్రప్రగతి నంద్యాల ఆక్టోబర్18:
నంద్యాల పట్టణంలో వెలిసిన శ్రీ ఆంజనేయ కోదండరామస్వామి దేవస్థానం నందు బుధవారంనాడు నూతన ధర్మకర్తల పాలక మండలి ప్రమాణ స్వీకారంచేయడం జరిగినది.( ధర్మకర్తల మండలి) నంద్యాల దేవాలయ శాఖ తనిఖీ అధికారి శ్రీ శశి కుమార్ చే ధర్మకర్తల మండలి ప్రమాణస్వీకారం చేయించడం జరిగినది. ధర్మకర్తల మండలి సభ్యులు. శ్రీ చెన్నా వెంకటేశ్వర్లు. శ్రీమతి కాలింగి లక్ష్మీ . శ్రీ చిన్న మాతాంగి జమ్మిశ్వరి శ్రీమతి ఎర్రగుంట్ల లక్ష్మీదేవి. శ్రీమతి నల్లబోతుల విజయలక్ష్మి. శ్రీ టి శ్రీనివాసులు. ఎం జయసుబ్బడు మరియు కోఆప్షన్ నెంబర్ గా దేవస్థానం ప్రధాన అర్చకుడు జీవీ సుబ్బయ్య శర్మ ప్రమాణ స్వీకారం చేయడం జరిగినది. పట్టణ ప్రముఖులు మాజీ కౌన్సిలర్ పున్నా శేషయ్య ,శ్రీ గౌరీనాథ్, పబ్బు తులసి కృష్ణ, చౌడేశ్వరి టెంపుల్ చైర్మన్ చె న్న శ్రీనివాసులు పాల్గొనడం జరిగినది. ఈ కార్యక్రమమునకు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీరామాంజనేయ శర్మమరియు దేవస్థానం సిబ్బంది పాల్గొనడం జరిగినది.

# జగనన్న ఆరోగ్య సురక్షలో ఇంటి వద్దకే వైద్య సేవలు.

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:
జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా ప్రజలకు ఇళ్ల వద్దకే వైద్య సేవలు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి వెల్లడించారు. ప్రభుత్వం ముఖ్యమంత్రి మార్గదర్శకాలకు అనుగుణంగా పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పిస్తోందని ఆయన అన్నారు. నంద్యాల మండలంలోని కొత్తపల్లె గ్రామంలో సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని , వైద్య ఆరోగ్య శాఖ అధికారులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద్భంగా ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరినీ తమ వారిగా భావించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజలకు ఆరోగ్య భద్రత కల్పించేందుకు ప్రణాళికాయుతంగా పనిచేస్తున్నారని. వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్తో పాటు వివిధ స్పెషలిస్టు వైద్య సేవలు, ఆరోగ్యశ్రీ రిఫరల్, బ్లడ్ టెస్ట్, బిపి, సుగర్ పరీక్షలు, ఫార్మసీ, న్యూట్రిషన్ కౌన్సిలింగ్ తదితర సేవలు అందిస్తున్నారని. ఇంట్లో ఎవరికైనా బాగోపోతే వారి పిల్లలో, బంధువులో ఆసుపత్రికి తీసుకెళ్తారని అదే ప్రైవేటు ఆసుపత్రికి వెళ్తే ఆర్థిక భారం పడుతుందని అన్నారు. ఇలాంటి పరిస్థితి పేదలకు ఎదురుకాకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి దేశంలో ఎక్కడాలేని విధంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించి, విజయవంతంగా అమలుచేస్తున్నారని పేర్కొన్నారు.
నంద్యాల మండలం ఎంపీపీ శెట్టి ప్రభాకర్ ఎంపీడీవో సుగుణ శ్రీ, మున్సిపల్ వైస్ చైర్మన్



పాంశావలి , ఎంపిటిసి బొజ్జ హరినాథ్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తాడి శివారెడ్డి,గ్రామ వైసిపి నాయకులు బాల వెంకటరెడ్డి, సూర్య చంద్రారెడ్డి, శేఖర్ రెడ్డి , వైసిపి నాయకులు వైద్య అధికారులు సచివాలయ సిబ్బంది వాలంటరీలు పాల్గొన్నారు.

# అక్రమ మద్యం అమ్ముతున్న వారిని అరెస్ట్ చేసిన పోలీసులు.

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:
రాబడిన సమాచారం మేరకు ఈరోజు నంద్యాల ఏఎస్పీ ఎస్ఈబీ, డీటీఎఫ్ బృందం నంద్యాల, నంద్యాల త్రీ టౌన్ పోలీసు బృందం, నంద్యాల ఎస్ఈబీ స్టేషన్ బృందాలు నంద్యాల పట్టణంలోని రైల్వే ట్రాక్ సమీపంలోని నూనెపల్లె ఓవర్ బ్రిడ్జి కింద ఎస్సీ కాలనీ ప్రవేశ ద్వారం వద్ద ఇద్దరు వ్యక్తులను అదుపులోకి



తీసుకుని, ఒకరిని స్వాధీనం చేసుకున్నారు. హెూండా సిటీ సిల్వర్ కలర్ కారు రిజిస్ట్రేషన్ నంబర్ %ూా ా9 దీూ% 2511 , మరియు అక్కడ వైట్ కలర్ బ్యాగ్లను స్వాధీనం చేసుకున్నారు,
1.మొదటి సంచులలో 24 రాయల్స్టాగ్ 750 %ఎశ్రీ% సీసాలు ఉంటాయి.
2.సెకండ్ బ్యాగ్లో 12 %వీఎ% విస్కీ 750 %ఎశ్రీ% మరియు 12 ఇంపీరియల్ బ్లూ 750 %ఎశ్రీ% సీసాలు ఉన్నాయి.
3.మూడవ సంచిలో 48 ఇంపీరియల్ బ్లూ 180 %ఎశ్రీ% సీసాలు మరియు 24 రాయల్ స్టాగ్ 375 %ఎశ్రీ% సీసాలు ఉన్నాయి.
మొత్తం 48ం24ం48ం24ా120బాటిల్ మరియు మద్యం విలువ రూ. 56,140. మరియు మొత్తం ఆస్తిలో 53.64 లీటర్లు ఉన్నాయి. నంద్యాల ఎస్ఈబీ స్టేషన్లో కేసు నమోదు చేసి జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.
నంద్యాల డీటీఎఫ్ ఇన్స్పెక్టర్.

# గిరిజన దినసరి ఉద్యోగస్తులకు ఉద్యోగ భద్రత కల్పించాలి.

**దినసరి కూలీలను అప్కాసులో చేర్చాలి.....**

**ఉప ముఖ్యమంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి పిడిక రాజన్న దొరని కలిసి వినతి పత్రం అందజేసిన జిపిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్**

ఆంధ్రప్రగతి నంద్యాల ఆక్టోబర్18:
ఉమ్మడి కర్నూలు జిల్లా గిరిజన సంక్షేమ శాఖలోని ఆశ్రమ పాఠశాల, రెసిడెన్షియల్, గిరిజన కళాశాల వసతి గృహాల్లో పనిచేస్తున్న దినసరి కూలీలను వెంటనే గుర్తించి అప్కాసుల చేర్చి ఉద్యోగ భద్రత కల్పించాలని ఏపీ గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ కోరారు.
బుధవారం విజయవాడలోని ఉప ముఖ్యమంత్రి పిడిక రాజన్న ధోరను కలిసి గిరిజన దినసరి కూలీల పరిస్థితి పై, వేతనాల విషయంపై వారిని వెంటనే గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని గిరిజన ప్రజా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా కొన్ని నెలలుగా ఉద్యోగుల జీతాలు బకాయి ఉన్నాయని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.
ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి గారితో రాజు నాయక్ మాట్లాడుతూ కర్నూలు ఉమ్మడి జిల్లాలో దాదాపు 50 మంది గిరిజన ఉద్యోగులు ఆశ్రమ పాఠశాల, గురుకుల రెసిడెన్షియల్, కళాశాల, వసతి గృహాల్లో దినసరి ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నారు. అయితే డైలీ వేజ్ ఉద్యోగుల తో 24 గంటలు పని చేయించుకుంటున్నారే తప్ప వారికి సరైన సమయంలో ప్రతినెల జీతాలు చెల్లించడం లేదు. దాదాపు 10 నుండి 15



సంవత్సరాల నుండి డైలీ వెజ్ వర్కర్స్ గా మన గిరిజన శాఖలో పనిచేస్తున్నారు అయితే అన్ని జిల్లాల్లో పదివేల రూపాయలకు పైగా జీతాలు చెల్లిస్తున్నారు ఒక్క ఉమ్మడి కర్నూలు నంద్యాల జిల్లాలో మాత్రం కేవలం 4500 మాత్రమే చెల్లిస్తున్నారు. వారి పరిస్థితి దుబ్బరంగా మారిందన్నారు. వారి కుటుంబాలు రోడ్డున పడే అవకాశం ఉంది. చాలీచాలని జీతాలతో పని చేస్తూ బాలికల వసతి గృహాలకు రక్షణగా నిలుస్తూ కేవలం 4500 వేతనంతో పనిచేస్తున్నారు అన్ని జిల్లాలతో పాటు ప్రతి ఒక్క దినసరి ఉద్యోగికి 10.000 రూపాయలు వేతనాన్ని పెంచి ప్రతి ఉద్యోగికి ప్రతినెల జీతాలు వచ్చేలా చూడాలని అన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు ప్రవేశపెట్టిన ఔట్సోర్సింగ్, ఆప్కాస్ లో చేర్చాలని వారికి ఉద్యోగ భద్రత కల్పించాలని ఉప ముఖ్యమంత్రి గిరిజన సంక్షేమ శాఖ మంత్రితో రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ చెప్పారు. ఈ కార్యక్రమంలో జిపిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి రవి నాయక్, నంద్యాల జిల్లా జిపిఎస్ నాయకులు శివనాయక్, ఆత్మకూరు మండల అధ్యక్షుడు మల్లికార్జున నాయక్ తదితరులు ఉన్నారు

# ఇండియాని ఓడిస్తే బంగ్లా క్రికెటర్ తో డేటింగ్ చేస్తా పాక్ నటి.

ఆంధ్ర ప్రగతి అంతర్జాతీయ అక్టోబర్ 18:
వన్డే ప్రపంచకప్-2023లో పాకిస్తాన్ను 7 వికెట్ల తేడాతో టీమిండియా చిత్తు చేసిన సంగతి తెలిసిందే. అయితే ఈ ఓటమిని ఇప్పటికీ పాక్ అభిమానులు జీర్ణించుకోలేకపోతున్నారు. టీమిండియాను ఏదో విధంగా టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో పోస్టులు చేస్తున్నారు. ఈ మెగా ఈవెంట్లో భాగంగా భారత జట్టు ఆక్టోబర్ 19న బంగ్లాదేశ్తో తలపడనుంది. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ నటి సెహర్ షిన్వారి కీలక వ్యాఖ్యలు చేసింది. బంగ్లా క్రికెటర్లకు సెహర్ షిన్వారి డేటింగ్ ఆఫర్ ఇచ్చింది. రేపటి మ్యాచ్లో టీమిండియాను ఓడించిన బంగ్లా క్రికెటర్తో డేటింగ్ చేస్తానని ఆమె ప్రామిస్ చేసింది. అల్లా దయతో బంగ్లా జట్టు భారత్పై మన వంతు ప్రతీకారం తీర్చుకుంటుందని ఆశిస్తున్నాను. బంగ్లా జట్టు భారత్ను ఓడిస్తే.. నేను ఢాకా వెళ్లి బంగ్లా బాయ్తో ఫిష్ డిన్నర్ డేట్ చేస్తాను అని ఎక్స్లో ఆమె రాసుకొచ్చింది. ఇక ఆమె చేసిన వ్యాఖ్యలకు భారత అభిమానులు సోషల్ మీడియా వేదికగా స్ట్రాంగ్ కౌంటరిస్తున్నారు. మీవల్లే చేతకాలేదు ఇంకా బంగ్లాతో అవుతోందా అంటూ కామెంట్లు చేస్తున్నారు.




# మహిళను గుర్తు తెలియని దుండగులు హత్య చేశారు

. చిత్తూరు జిల్లా
కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని యలాజనూరు రెండవ వార్డులో దారుణ ఘటన.మహిళను హత్య చేసిన గుర్తు తెలియని దుండగులు.. మృతురాలు సూర్యకాంతమ్మగా గుర్తింపు.. ఇంట్లోని బంగారు ఆభరణాలు, మహిళ ఒంటి పై ఉన్న నగలను దోచుకెళ్ళిన దుండగులు.. మహిళను హత్య చేసి, నగలను దోచుకెళ్లారనీ మృతురాలి బంధువుల ఆరోపణ.. కన్నీరు మున్నీరుగా విలపిస్తున్న బంధువులు.. విషయం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకుని. మృతదేహాన్ని పరిశీలించిన పోలీసులు.. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కుప్పం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల దర్యాప్తులో తెలియాల్సి ఉంది..

# నిరుపేద యువతి పెళ్లి కోసం ఆర్థిక సహాయం అందజేత

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పట్టణం అంబేద్కర్ నగర్ లో నివసిస్తున్న షేక్ అల్లాబకాష్ పాత ఇనుము వ్యాపారం చేసుకుని జీవనం సాగిస్తున్నారు రెక్కాడితేగాని డొక్కాడని ఆర్థిక పరిస్థితితో బాధపడుతున్న అల్లా బకాష్




కు గుండెకు సంబంధించిన వ్యాధితో బాధపడుతూ కుమార్తె పెళ్లి కొరకు ఆర్థిక సహాయాన్ని కోరుతున్నారు. కుమార్తె నిఖా ఈనెల 20వ తారీఖున పెట్టుకున్నారు...స్పందించిన ముస్లిం యూత్ సొసైటీ విరాళాలు సేకరిస్తున్నారు. కార్యక్రమంలో భాగంగా....ముస్లిం సొసైటీ తరఫున 11000 వేల రూపాయలు యర్రగొండపాలెం పట్టణ ఎస్సై జి కోటయ్య 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో మౌలానా హిదయతుల్లా, ముస్లిం యూత్ సొసైటీ అధ్యక్షుడు షేక్ ఇస్మాయిల్, షేక్ చోటుడి నాగూర్ మీరా, షేక్ నాగూర్ వలి, షేక్ షరీఫ్ (%ుం) %షేక్ బాషా,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందుతున్న ఏకైక ముఖ్యమంత్రి జగనన్న.

## -ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి

ఆంధ్ర ప్రగతి నంద్యాల అక్టోబర్ 18:
ప్రజా సంక్షేమం కోసమే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు నంద్యాల నియోజకవర్గ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి కొనియాడారు. బుధవారం నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని 34వ వార్డు వి సీ కాలనీలో 158 వ రోజు మాజీ కౌన్సిలర్ జాకీర్ హుస్సేన్ ఆధ్వర్యంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి పాల్గొని వాటిలో ఉన్న లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ జగనన్న ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధిని ప్రజలకు వివరించారు. ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ నంద్యాల నియోజకవర్గంలో ఎప్పుడు జరగనంత అభివృద్ధి వైఎస్ఆర్ ప్రభుత్వంలో జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంతో దృఢ సంకల్పంతో రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రజాధరణ పొందుతున్నదని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ ఫలాలు ఏఏ స్థాయిలో , ఏఏ వర్గాలకు, చెందుతున్నాయో, ఏమాత్రం చెందుతున్న అన్న అంశంపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ సంక్షేమ పథకాలైన నవరత్నాలు తదితర అంశాలు ప్రజాదరణ పొందుతూ ప్రజల్లో జగన్ పై నమ్మకం కుదిరించుకుంటూ అభివృద్ధి దృష్టిలో పయనిస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల అభివృద్ధి కోసం నాడు నేడు కార్యక్రమం అనేక రకాలైన హామీలను నెరవేరుస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ మాబున్నిసా, రాష్ట్ర దృశ్యకళాల డైరెక్టర్ సునీత అమృతరాజ్, మున్సిపల్ వైస్ చైర్మన్ లు గంగిశెట్టి శ్రీధర్, పంషావలి, నంద్యాల ఒకటో పట్టణ అధ్యక్షుడు పున్నా శేషయ్య ,మున్సిపల్ కౌన్సిలర్లు శాదిక్, కలాం భాష ,చంద్రశేఖర్, తబ్రీజ్ ,సమ్మద్, కోఆప్షన్ సభ్యులు సలాం ముల్లా, వైసీపీ నాయకులు లక్ష్మీనారాయణ, కిరణ్ కుమార్ ,సోమశేఖర్ రెడ్డి, టీవీ రమణ, దేవనగర్ భాష, అమృతరాజ్ ,రహమతుల్లా, వార్డు వైసిపి నాయకు పులి ప్రకాష్ ,రవి, రంగస్వామి, షాకు బాయ్,





ఎగ్బాల్, దస్తగిరి, షబ్బీర్ ,ఆలీషా, పెద్దన్న, సుధాకర్ ,మా భాష(మెరిభా) కృష్ణారెడ్డి, శివాజీ, గడ్డం వలి, సుధాకర్ మరియు మున్సిపల్ అధికారులు సచివాలయ సిబ్బంది వార్డు వాలంటీర్లు పాల్గొన్నారు.

# చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని అలయాల్లో పూజలు.

**- అక్రమ అరెస్టు ఆపకపోతే**

**ఆందోళనలు ఉధృతం**

**- ఉమ్మడి జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు**

**గూడూరు సంజీవరాయుడు**

ఆంధ్ర ప్రగతి శిరివెళ్ల, అక్టోబర్ 18: జైలులో నిర్బంధించిన చంద్రబాబు కడిగిన ముత్యంలా బయటకు రావాలని కోరుతూ ఉమ్మడి కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు సంజీవ రాయుడు, టిడిపి శ్రేణులు పగడాల గంగాధర్, మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పాములేటీలు కలసి సర్వ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేకంగా పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బుధవారం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అక్రమ అరెస్టులు అరికట్టకపోతే శాంతి భద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. ముఖ్యమంత్రి వైస్ జగన్ రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేయించి వైసిపి పండగలు చేసుకోవడం దారుణమన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయన్నారు .ఎప్పుడు ఏం జరుగుతుందోనని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. సమస్యలపై ప్రయత్నిస్తే తప్పుడు కేసులు బనాయించి జైలు పాలు చేస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అరెస్టును ఖండిస్తూ ఆ పార్టీ శ్రేణులు గత 40 రోజులుగా నిరసన ఆందోళన కార్యక్రమాలు కొనసాగిస్తున్నా ఈ ప్రభుత్వానికి చలనం లేదని వారు ఆందోళన వ్యక్తం



చేశారు. చంద్రబాబు ఆరోగ్యంగా ఉండాలని జైలు నుంచి త్వరగా విడుదల కావాలని కోరుతూ తాము పూజలు నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ అహోబిలం నాయకులు పగడాల గంగాధర్, మాజీ ఎంపిటిసి లక్ష్మీనారాయణ, మాజీ సర్పంచ్ పాములేటి తదితరులు ఉన్నారు

# రాయలసీమ ద్రోహి జగన్.

**-శ్రీ బాగ్ ఒప్పందం అమలు పేరుతో రాయలసీమకు తీవ్ర అన్యాయం. -రాయలసీమకు న్యాయ రాజధాని ఎక్కడ?**

**-కృష్ణ యాజమాన్య బోర్డు కర్నూల్ లో పెట్టాలి. -కృష్ణ జలాల పంపిణీ కోసం కేంద్ర ప్రభుత్వం జీవో విడుదల చేసిన వాటిపై స్పందించని వైసిపి ప్రభుత్వం.**

**-రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకుడు ఆర్ విఎస్ సీమకృష్ణ.**

ఆంధ్ర ప్రగతి కర్నూలు అక్టోబర్ 18:
ఒక్క ఛాన్స్ పేరుతో రాయలసీమకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తీవ్ర అన్యాయం చేశారని రాయలసీమ స్టీరింగ్ కమిటీ నాయకుడు ఆర్ వి ఎస్ సీమకృష్ణ మండిపడ్డారు.ఒక్క ఛాన్స్ పేరుతో రాయలసీమలో 52 ఎంఎల్ఏ స్థానాలు కాను 49 స్థానాలు గెలుచుకున్న వైసీపీ ప్రభుత్వం శ్రీబాగ్ ఒప్పందం పేరుతో మూడు రాజధానుల ప్రస్తావన తీసుకొచ్చి న్యాయ రాజధాని పేరుతో రాయలసీమను మోసం చేయడమే కాకుండా ఇంతవరకు స్థల సేకరణ కూడా చేయలేదని తెలియజేశారు. అదేవిధంగా రాయలసీమలో పారుతున్న కృష్ణానది బోర్డు కర్నూల్లో పెట్టకుండా సంబంధం లేని విశాఖలో పెట్టడం తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మించకపోగా ఆర్డీఎస్, గురు రాఘవేంద్ర ప్రాజెక్టు మరియు సమాంతర కాలువ ప్రాజెక్టు, పెట్నీకోట రిజర్వాయర్ ప్రాజెక్టు ముందుకు కదలలేదని అన్నారు. కర్ణాటక ప్రభుత్వం అప్పర్ భద్ర ప్రాజెక్టు,నవ్వలి ప్రాజెక్టు నిర్మిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం వాటిపైన స్పందించలేదని మండిపడ్డారు. ఆ ప్రాజెక్టు నిర్మిస్తే రాయలసీమకు తీవ్ర అన్యాయం జరుగుతుందని అన్నారు. ఎంపీ స్థానాలు రాయలసీమలో ఎనిమిది ఇచ్చిన విభజన చట్టంలో ఉన్నటువంటి రైల్వే జోన్ గుంతకల్లుకు, కడపకు ఉక్కు పరిశ్రమ తీసుకురాలని చేతకాని సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. ఒక్క ఛాన్స్ పేరుతో నీళ్లు నిధులు నియమకాలలో రాయలసీమకు తీవ్ర అన్యాయం చేశారని అదేవిధంగా సిద్దేశ్వరం సంగమేశ్వరం వద్ద ఐకాన్ కి బ్రిడ్జి బదులు రోడ్డుకం బ్యారేజ్ నిర్మిస్తే రాయలసీమకు న్యాయం జరుగుతుందని అయితే వాటిపై వైసిపి ప్రభుత్వం స్పందించలేదని అన్నారు. రానున్న ఎన్నికల్లో వైసీపీకి రాయలసీమ ప్రజలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భూషణ్, గోపాల్ ,హరి నాయుడు పాల్గొన్నారు.



# పేదల సంక్షేమం కోసమే పథకాలు-ఎమ్మెల్యే

ఒంగోలు,అక్టోబర్18
రాష్ట్ర ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో పేదల్లో చిరునవ్వులు కనిపిస్తున్నాయని మార్కాపురం శాసనసభ్యులు కుందురు నాగార్జునరెడ్డి అన్నారు. గ్రామాల్లో ఆయన గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో కరపత్రాలను పంపిణీ చేశారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించడం వలన పేదలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలుపరుస్తున్న జగనన్నను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. పార్టీలకతీతంగా కుల, మత తేడా లేకుండా అర్హులందరికీ అందించాలన్నదే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. అర్హత కలిగి ఇంకా ఎవరైనా రానివారు ఉంటే అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. గ్రామంలోని వివిధ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. తొలుత గ్రామస్తులు ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి, కంభం మాజీ ఎమ్మెల్యే ఉడుముల శ్రీనివాసులరెడ్డిలకు శాలువా కప్పి పూలమాలతో స్వాగతం పలికారు.

# రాజధాని పేరుతో విశాఖకు మకాం

**- ఉత్తరాంధ్ర అభివృద్ధి పేరుతో మోసం**

**- జగన్ తీరుతో సమస్యలకు దక్కని పరిష్కారం**

**- సిపిఐ నేత రామకృష్ణ ఆగ్రహం**

విజయవాడ,అక్టోబర్18 :
ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏదో చేసేస్తామని చెప్పి...దాని కోసమే విశాఖ నుండి పాలన చేస్తామని సిఎం జగన్ చెప్పడం ప్రజలను మోసగించడమే అవుతుందని సిపిఐ కార్యదర్శి రామకృష్ణ అన్నారు. కేసుల సంగతి తేలకుండానే విశాఖకు మకాం మార్చడం మోసం చేయడే అవుతుందని అన్నారు. ముఖ్యమంత్రి విశాఖ కేంద్రంగా పని చేయడానికి, సమీక్షలు చేయడానికి క్యాంపు ఆఫీసు ఏర్పాటుకై రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాల మీద జీఓ విడుదల చేసిందన్నారు. ముఖ్యమంత్రి విశాఖపట్నానికి మకాం మార్చితే ఉత్తరాంధ్ర అభివృద్ధి అవుతుందని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని అన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాల వెనుకబాటు విద్య, వైద్యం, ఉపాధి వంటి రంగాలలో స్పష్టంగా కనబడుతున్నా ఇంతకాలం పట్టించుకోలదేన్నారు. నాలుగున్నరేళ్ళ కాలంలో ఏం చేశారో జగన్ తెలియచేయాలన్నారు. ఉత్తరాంధ్ర అభివృద్ధికి ఏం చేయకుండా, నేడు అక్షరాస్యతలో ఉత్తరాంధ్ర జిల్లాలు రాష్ట్రంలోనే అధమంగా ఉన్నాయని, అందుకే తమ కార్యాచరణ అనడం మోసపూరితం కాదా అని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో అత్యధికంగా ఉన్న ఎయిడెడ్ విద్యా సంస్థలకు ఎయిడ్‌ను ఎత్తేశారు. ఫలితంగా ప్రాథమిక, ఉన్నత విద్యలు రెండూ ప్రజలకు మరింత దూరం అయ్యాయి. ఇక్కడ నిరక్షరాస్యత మరింత అధికంగా ఉంది. ఇప్పుడు అభివృద్ధి కోసం మాట్లాడుతున్న రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల ఉన్న పాఠశాలలు
మూతబడ్డాయి. అక్షరాస్యత పెంచడానికి ఏజెన్సీ ప్రాంతంలో మరిన్ని పాఠశాలలను ఏర్పాటు చేయాల్సింది పోయి ఉన్నవాటినే మూసివేయడాన్ని ఎలా సమర్ధించుకుంటారున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పాడేరు, అరకు ఆసుపత్రులలో సిబ్బంది తో సహా కనీస సదుపాయాలు కూడా లేవు. శ్రీకాకుళం రిమ్స్, విజయనగరం జనరల్ హాస్పిటల్, టెక్కలి జిల్లా ఆసుపత్రులతో సహా ఏ ఒక్క వైద్య సంస్థలోనూ, ఆస్పత్రులలోనూ కనీసమైన సిబ్బంది కూడా లేరని గుర్తించాలన్నారు. ఉద్దానం ప్రాంతాల్లో అత్యధికంగా ఉన్న కిడ్నీ వ్యాధితో అనేకమంది ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. త్తరాంధ్రలో ఉపాధి అవకాశాలు లేక ఈ ప్రాంతం నుండి అనేకమంది సుదూర ప్రాంతాలకు వలసలు పోతున్నారు. గ్రామీణ ప్రాంతం అభివద్ధి చెందాలంటే, వ్యవసాయ రంగం అభివద్ధి చెందాలి. అంటే నీటి ప్రాజెక్టుల నిర్మాణం తప్పనిసరి. కానీ విచిత్రంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ నాలుగున్నరేళ్ళ కాలంలోనూ ఉత్తరాంధ్రలోని కనీసం ఒక్కటంటే ఒక్క నీటి ప్రాజెక్టు నిర్మాణం కూడా పూర్తి చేయలేదన్నారు. విజయనగరం జిల్లా తారకరామా తీర్థ సాగర్, శ్రీకాకుళం లోని ఆఫ్ షోర్ ప్రాజెక్టు, వంశధార రెండవ దశ నిర్మాణాలు అడుగు కూడా ముందుకు పడలేదు. ఉత్తరాంధ్రకు జీవనాడిగా ఉండే ఉత్తరాంధ్ర సుజల స్రవంతి ప్రాజెక్టుకు తగినన్ని నిధులు కేటాయించి, రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన పూర్తి చేసే చర్యలు చేపట్టలేదు. విశాఖలోచిట్టివలస జ్యూట్ మిల్లును పూర్తిగా మూసివే యడానికి యాజమా న్యానికి దగ్గరుండి సహకరిం చారు. ఉత్తరాంధ్రకే గాక రాష్ట్రానికే తలమానికంగా ఉన్న విశాఖపట్నం స్టీల్‌ప్లాంట్‌ను మూసివేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయిస్తే దానిని ప్రతిఘటించి కాపాడుకోవాల్సిన రాష్ట్ర ప్రభుత్వం ఆ పని చేయకపోగా తిరిగి కేంద్ర ప్రభుత్వానికి సహకరించేలా వ్యవహరిస్తోందని రామకష్ృ÷-ణ మండిపడ్డారు.. అదానీ సంస్థకు సహకరించేలా గంగవరం పోర్టులోని రాష్ట్ర ప్రభుత్వ 10.39 శాతం వాటాను కూడా మొత్తంగా ప్రభుత్వం అమ్మేసింది. ఉత్తరాంధ్రలో పారిశ్రామికీకరణ ఏమీ జరగలేదు కానీ ఉన్న పరిశ్రమలే మూతబడడం, ఉన్న పరిశ్రమలలో కూడా ఉపాధి అవకాశాలు తగ్గిపోవడం పరిపాటిగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ఆర్భాటంగా విశాఖపట్నంలో సదస్సులు నిర్వహించినా, కొత్తగా వచ్చిన పరిశ్రమలు ఏమీ లేవన్నారు. రాష్ట్ర విభజన చట్టంలోని ఏ ఒక్క అంశాన్నీ కేంద్ర ప్రభుత్వం సంపూర్ణంగా పదేళ్లు గడుస్తున్నా నేటికీ అమలు చేయలేదు. ఉత్తరాంధ్ర ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని ఒక ప్రహసనంలా మార్చివేసింది. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీ కూడా వెనక్కి తీసుకెళ్ళింది. ఉత్తరాంధ్ర సాధించిన అభివద్ధి అంతకంటే లేదు. విశాఖ కేంద్రంగా రైల్వేజోన్ ఏర్పాటు చేస్తా మని కేంద్ర ప్రభుత్వ పదేళ్లుగా ప్రకటనలే గాని, నేటికీ ఆచరణ రూపం దాల్చలేదు. పెట్రో యూనివర్సిటీ నిర్మాణం ఇంకా ప్రాథమిక దశలోనే ఉంది. గిరిజన యూనివర్సిటీ కైతే రాష్ట్ర ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత ఆలస్యం జరిగింది. ఈ సమస్యలన్నీ జగన్ ప్రభుత్వం పరిష్కరించడం లేదన్నారు. స్టీల్ ప్లాంట్ అమ్మకంతో సహా ఉత్తరాంధ్రకు ద్రోహం చేస్తున్న నరేంద్ర మోడీ ప్రభుత్వా నికి సహకరించడం ఏమాత్రం క్షంతవ్యం కాదని జగన్ గురించాలన్నారు.

# కెసిఆర్ నిరంకుశాన్ని నిలువరిద్దాం

**- బిఆర్ఎస్‌ను బొందపెట్టేది యువతే**

**- కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ**

కామారెడ్డి,అక్టోబర్18
తెలంగాణలో నిరంకుశ పాలన చేస్తున్న కెసిఆర్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని కాంగ్రెస్ నేత, మాజీమంత్రి షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. నిరుద్యోగులను మోసం చేసిన బిఆర్ఎస్‌ను బొందపెట్టాలన్నారు. కెసిఆర్‌కు ఓటమి భయం పట్టుకుందని, అందుకే ఎక్కడికి వెళ్లినా కాంగ్రెస్ గురించే మాట్లాడుతున్నారని అన్నారు. నిరుద్యోగులు తలుచుకుంటే ఇందిరమ్మ రాజ్యం వస్తుందని అన్నారు. గత ఉపఎన్నికలను దేశ ప్రజలంతా చూశారని, అక్కడ వందల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని ఆరోపించారు. మునుగోడు నియోజకవర్గ పరిధిలోని వైన్స్ దుకాణాల్లో ప్రతి నెల రూ.60 కోట్ల మద్యం విక్రయాలు జరిగేవని, కానీ మునుగోడు ఉప ఎన్నిక సమయంలో 20 రోజుల్లోనే రూ.300 కోట్ల విక్రయాలు జరిగాయని ఆరోపించారు. మునుగోడులో కాంగ్రెస్ మందు పంచలేదు, పైసలూ ఇవ్వలేదన్నారు. అందుకే వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో డబ్బులు పంచకుండా, మద్యం పోయకుండా ముందుకు సాగుదామని పిసిసి చీఫ్ చేసిన సవాల్‌కు బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ స్పందించలేదన్నారు. ఈ తొమ్మిదిన్నరేళ్ల కాలంలో బీఆర్ఎస్ ఇచ్చిన హామీలు నెరవేర్చిందా అన్నది నిరుద్యోగులు ఆలోచించాలన్నారు. కేసీఆర్ మాయ చేసి ఎన్నికల్లో నెగ్గాలని చూస్తున్నారన్నారు. కేసీఆర్ నమ్ముకున్నది ప్రజలను కాదని మద్యాన్ని, డబ్బును నమ్ముకు న్నారన్నారు. నిరుద్యోగులే కథానాయకులై, మీరు కదనరంగంలోకి దిగి, ఇందిరమ్మ రాజ్యం తీసుకు రావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగేనే ఇచ్చిన హామీ మేరకు ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేసే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుందన్నారు. రాజకీయ పార్టీలు వైఫల్యం చెందినప్పుడు ఓయు, కేయు విద్యార్థులు రంగంలోకి దిగితేనే తెలంగాణ వచ్చిందన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు తమ శక్తిని తక్కువగా అంచనా వేయవద్దన్నారు.

# ఆరోగ్య సురక్ష క్యాంపుల్లో ప్రజలకు మెరుగైన వైదమెరుగైన సేవలు.

పౌష్టికాహారం ఇచ్చే బాధ్యతను మహిళా, శిశు సంక్షేమ శాఖ చేపట్టాలని సూచించారు. చిన్నారులు, మహిళల్లో పౌష్టికాహార లోపం, రక్తహీనత లోపాలను నివారించేందుకు వైద్య ఆరోగ్యశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ మధ్య సమన్వయంతో పనిచేయాలన్నారు. దీనివల్ల గ్రామస్థాయిలో రక్తహీనత సమస్యలను పూర్తిగా నివారించగలుగుతామని సీఎం జగన్ పేర్కొన్నారు. ప్రభుత్వం అందించిన పౌష్టికాహారాన్ని వారు తీసుకుంటున్నారా? లేదా? రక్తహీనత సమస్య తగ్గుతుందా? లేదా? అన్నదానిపై విలేజ్ క్లినిక్స్ స్థాయిలో దృష్టి సారించాలన్నారు.
స్త్రీ, శిశు సంక్షేమ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ ప్రక్రియను చేపట్టాలని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు. సంపూర్ణ పోషణ కార్యక్రమంపై సమీక్ష నిర్వహిస్తూ ఈ కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు అత్యంత నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. అంగన్ వాడీలలో సూపర్ వైజరీ వ్యవస్థ ఎలా పనిచేస్తుందన్నదానిపై నిరంతరం పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. చిన్నారులు, గర్భిణీలకు అందిస్తున్న డ్రై రేషన్ పంపిణీ పైనా అధికారులు ప్రత్యేక దృష్టిసారించాలన్నారు. రేషన్ నాణ్యత విషయంలో ఎక్కడా లోపాలు ఉండకూడదన్నారు. సంపూర్ణ పోషణ కింద పౌష్టికాహారం అందిస్తున్న సమయంలోనే గర్భిణీలు, పిల్లలకు టీకాలు అందించారా? లేదా? అని అధికారులను ప్రశ్నించారు. ఒకవేళ టీకాలు మిస్ అయితే వెంటనే వేయించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పిల్లలు వయసుకు తగ్గ బరువు ఉన్నారా? లేదా? అన్నదానిపై కూడా అక్కడే పరిశీలన చేసి పిల్లల్లో పౌష్టికాహారం లోపం ఉంటే వారిపై ప్రత్యేక శ్రద్ధపెట్టాలని సూచించారు. ఈ వివరాలన్నీ కూడా ఎప్పటికప్పుడు యాప్‌లో నమోదు అయ్యేలా చర్యలు తీసుకుని పౌష్టికాహారం అందించాలన్నారు.
వైద్య ఆరోగ్య శాఖ పీహెచ్ సీ పరిధిలో ప్రతినెలా కూడా గర్భిణీలు, బాలింతలు, పిల్లలకు హిమోగ్లోబిన్ పరీక్షలు చేయాలని సీఎం జగన్ ఆదేశించారు. జీవన శైలిలో మార్పులు కారణంగా వస్తున్న వ్యాధులు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, వ్యాయామాలపై అవగాహణ కల్పించేలా క్యాంపులు నిర్వహించేలా ఉన్నతాధికారులు ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. మండలం లేదా సచివాలయం పరిధఇలో ప్రతినెలా ఒకసారి క్యాంపు నిర్వహించేలా చూడాలని సీఎం జగన్ సూచించారు

# పేదవాడికి సొంతింటి కలను నిజం చేసిన సీఎం జగనన్న

ఆంధ్ర ప్రగతి ఆళ్లగడ్డ అక్టోబర్ 18:
ప్రతి పేదవాడు జీవితాంతం కష్టపడ్డా కూడా సొంతింటి కల నెరవేర్చుకోలేని తరుణంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతి పేద కుటుంబానికి ఇల్లు ఇచ్చి సొంతింటి కల నెరవేరుస్తున్నారని ఉప ముఖ్యమంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా పేర్కొన్నారు. బుధవారం ఆళ్లగడ్డ పట్టణం చింతకుంట్ల గ్రామ సమీపంలోని టిడ్కో గృహ సముదాయ ప్రారంభ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలానీ సమూన్, ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ప్రభుత్వ సలహాదారు, మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బ్రిజేంద్రనాథ్ రెడ్డి తదితరులు పాల్గొని 1392 టిడ్కో గృహాలను ప్రారంభించే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రి మరియు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి అంజాద్ బాషా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రవ్యాప్తంగా 2.62 లక్షల టిడ్కో గృహాలను మంజూరు చేసి పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నారన్నారు. అలాగే 31 లక్షల మందికి ఇళ్ల పట్టాలు మంజూరు చేశామన్నారు. ఈ నాలుగున్నర సంవత్సరాల కాలంలో 98 శాతం హామీలు సియం అమలు చేసారన్నారు.
రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ ఆళ్ళగడ్డ పట్టణం 23 ఎకరాల స్థలంలో నిర్మించిన 1392 టిడ్కో గృహాలను పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. అక్కచెల్లెమ్మలకు జగనన్న పుట్టింటి సారెగా అన్ని వసతులతో కూడిన ఉచిత గృహాన్ని నిర్మించి ఒక్క రూపాయికే ఇస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో టిడ్కో గృహ సముదాయాలన్నీ ఊళ్ళుగా మారుతాయన్నారు. గత ప్రభుత్వం అరకొరగా నిర్మించిన గృహాలకు అత్యా ధునిక వసతులు కల్పించి పేదలకు అందజేస్తున్నామన్నారు. రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలు అందరికీ చేరుతున్నాయన్నారు. చాలా ఏళ్లుగా అద్దె ఇళ్లలో అవస్థలు పడిన లబ్ధిదారులు ఇక నుంచి జగనన్న నగర్ లో అన్ని వసతులతో కూడిన గృహ ఇంటి పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు.
రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ మాట్లాడుతూ అసంపూర్తిగా వున్న టిడ్కో గృహ నిర్మాణాలను పూర్తి చేసి పేద ప్రజలకు పంపిణీ చేశామన్నారు. ఎక్కువ ధరకు టెండర్లు వేయడం గమనించి రివర్స్ టెండరింగ్ పద్ధతి ద్వారా వందల కోట్లు ప్రజాధనం వృథా కాకుండా ఆపామన్నారు. నాడు-నేడు ద్వారా రాష్ట్రంలోని అన్ని పాఠశాలల రూపు రేఖలు మార్చామన్నారు. ఆసరా,చేయూత, చేదోడు తదితర పలు సంక్షేమ కార్యక్రమాలన్నీ విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. పేదవాడికి భరోసా పాలన ఇచ్చిన ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకోవాలని మంత్రి సూచించారు.
జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూన్ మాట్లాడుతూ పేదవాడు ఇల్లు కట్టుకోవాలన్న కలను రాష్ట్ర ముఖ్యమంత్రి నిజం చేస్తున్నారన్నారు. అలాగే జిల్లా వ్యాప్తంగా 95 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేసామన్నారు. జిల్లా మొత్తం మీద 11,680 టిడ్కో గృహాలను నిర్మించగా ఆళ్లగడ్డ పట్టణంలో 1392 టిడ్కో గృహాలను పండుగ వాతావరణంలో లబ్ధిదారులకు ఇస్తున్నామన్నారు. ఇందుకోసం 70 కోట్ల రూపాయలు ఖర్చు చేసామన్నారు. అలాగే 322 జగనన్న లే అవుట్ లలో 44 వేల మందికి గృహాలు మంజూరు చేయగా



ఇప్పటివరకు 31 వేల గృహాలు లబ్ధిదారులు పూర్తి చేసుకున్నారన్నారు.
నంద్యాల పార్లమెంటు సభ్యులు పోచ బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ ప్రతి వ్యక్తికి తిండి, కూడు, గుడ్డ అత్యవసరమని ఇందులో భాగంగానే ప్రతి నిరుపేద కుటుంబానికి గృహాన్ని నిర్మించి ఇవ్వాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి ఆశయమన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఇంటి హక్కు పత్రాలను, ఇంటి తాళాలను అందజే శారు. అంతకుముందు లబ్ధిదారులు గృహ ప్రవేశం చేశారు. ఈ కార్యక్రమంలో రామతీర్థం పుట్టాలమ్మ ఆలయ చైర్మన్ గంగుల మనోహర్ రెడ్డి, గవిజయ డైరీ చైర్మన్ ఎస్వీ జగన్, విజయ డైరీ డైరెక్టర్ గంగుల విజయ సింహా రెడ్డి, ఆళ్ళగడ్డ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ రామలింగారెడ్డి,ఏపీ ముస్లిం మైనార్టీ జనరల్ సెక్రటరీ బాబులాల్, ఆళ్ళగడ్డ మార్కెట్ యార్డ్ చైర్మన్ గంధం రాఘవ రెడ్డి, ఏపీ ఇరిగేషన్ చైర్మన్ కర్రా గిరజా హర్షవర్ధన్ రెడ్డి, ఆళ్లగడ్డ ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి, పలు శాఖల వైస్ చైర్మన్లు,ఎంపిటిసిలు,జడ్పీటిసిలు తదితరులు పాల్గొన్నారు

# మూడు రాష్ట్రా .. రెండు పార్టీలకు కీలకం

## హోరాహోరీ పోరులో కాంగ్రెస్, బిజెపిలు - వ్యూహం మార్చిన బిజెపి నాయకత్వం

న్యూఢిల్లీ,అక్టోబర్18 :
ఉత్తరాదిలోని ప్రధానంగా మూడు రాష్ట్రాల ఎన్నికలు బిజెపి, కాంగ్రెస్ పార్టీలకు ప్రతిష్టాత్మకం కాబోతున్నాయి. ఈ మూడ రాష్ట్రాలు గతంలో కాంగ్రెస్ గెలిచినవే. అయితే మధ్యప్రదేశ్‌లో మాత్రం బిజెపి ఎత్తులకు కాంగ్రెస్ అధికారం కోల్పోయింది. ఇప్పుడు ఈ మూడు రాష్ట్రాల్లో గెలుపు కోసం కాంగ్రెస్, బిజెపిలు హోరాహోరీ తలపడుతున్నాయి. బిజెపి నాయకులు విజయం ఖాయమని భావించిన రాష్ట్రం రాజస్థాన్.. అక్కడ సర్వేలు కూడా సిఎం గెహ్లాట్ తీరు కారణంగా ఓటమి తప్పదన్న సంకేతాలు ఇస్తున్నాయి. ఇక్కడ గత ముప్పై ఏళ్లలోనూ అధికారంలో ఉన్న పార్టీని తిరిగి ఎన్నుకున్నది లేదు. సచిన్‌పైలెట్ తిరుగుబాటును ఆఖరి నిముషంలో ఆపగలిగినా అసమ్మతి మాత్రం కాంగ్రెస్ నుంచి తొలగిపోలేదు. పేపర్‌లీక్‌లు, అవినీతి ఆరోపణలు, శాంతిభద్రతల సమస్యలు రాజకీయ చర్చకు దారితీస్తున్నాయి. అన్నిటినీ మించి మతపరమైన ఉద్రిక్తతలతో ఇక్కడ పరస్పర విమర్శలు చేసుకుంటు న్నాయి. 2002 జూన్‌లో ఒక టైలర్ తలనరకడం, 2008 పేలుళ్ల కేసులో నిందితులు విడుదల కావడం కాంగ్రెస్ బుజ్జగింపు రాజకీయంగా బిజెపి ఆరోపణలు చేస్తున్నది. పండుగలు ఉత్సవాలు అంటే చాలు మతోద్రిక్తలు పెరుగుతున్నాయి. మోడీనే ప్రధానంగా ముందుపెట్టి అధికారంలోకి రావాలని బిజెపి పథకాలు రచిస్తున్నది. రాజ్యవర్ధన్‌సింగ్ రాథోర్, దివ్యవకుమారి ,బాబాబాలక్‌నాథ్ వంటి అనేకమంది ఎంపిలను బిజెపి ఎన్నికల బరిలో నిలిపింది. అయితే తమ సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని కాంగ్రెస్ భరోసాగా వుంది. తాను గెలిస్తే కులగణన చేపడతానని గెల్హాట్ ప్రకటించడం కూడా అనుకూల అంశంగా భావిస్తున్నారు. ఏ కాస్త తేడా వచ్చినా సచిన్ పైలెట్ తప్పక సమస్య సృష్టించడం మాత్రం ఖాయం. ఇకపోతే మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ అధికాంలోకి వచ్చినప్పటికీ జ్యోతిరాదిత్య సింధియా ఫిరాయింపు కారణంగా 2020లో అధికారం కోల్పోయింది. ఇప్పుడు బాగా అనుకూలంగా వుందని భావిస్తున్నా. సంపూర్ణ మెజార్టీ రాకపోతే కష్టమనే భయాలు వున్నాయి. మాజీ ముఖ్యమంత్రులు దిగ్విజయ్‌సింగ్, మల్‌నాథ్‌లు గెలుపు కోసం వ్యూహాలకు పదను పెడుతున్నారు.కమల్‌నాథ్ బిజెపి హిందూత్వ ఎత్తులకు దీటుగా హనుమాన్‌భక్తి వంటి పాచికలు కూడా ప్రయోగిస్తున్నారు. ఇక రాజవంశీకుడైన జ్యోతిరాదిత్య మొదటిసారి శాసనసభకు పోటీ చేస్తుంటే కేంద్ర మంత్రి నరేంద్ర సింగ్ తోమర్ ప్రవేశం ఆశ్యర్యకరంగా మారింది. మధ్యలో కొద్ది మాసాలు మినహా 18 ఏళ్లనుంచి చౌహాన్ అధికారంలో వున్నారు. అయితే ఇప్పుడు ఆయనను పక్కన పెట్టే ఎత్తులో మోడీ ఉన్నారు. ఇక్కడ ముగ్గురు కేంద్ర మంత్రులు, ఏడుగురు ఎంపిలను కూడా బిజెపి రంగంలోకి దింపింది. చౌహాన్ తమ తదుపరి సిఎం అని బిజెపి చెప్పడం లేదు. మరోవైపు ఆయన ప్రభుత్వం 50శాతం కమిషన్ సర్కార్ అని కమల్‌నాథ్ దెప్పిపొడుస్తున్నారు .పట్వారీల నియామకం, మహాకాల్ లోక్‌నిర్మాణం, రేషన్ కార్డుల పంపిణీ వంటి కుంభకోణాలు వున్నాయి. గతంలోని వ్యాపాం ఆరోపణలు వెంటాడుతూనే వున్నాయి. 70శాతం పైగా ప్రజలు వ్యవసాయం పైన ఆధారపడిన ఈ రాష్ట్రంలో వర్షాభావం,గిట్టుబాటు ధరలు, దిగుబడి తగ్గుదల పెద్ద సవాళ్లుగానే వున్నాయి. రాష్ట్రంలో 47 గిరిజన స్థానాలున్నాయి. తిరిగి అక్కడ పుంజుకోవాలని బిజెపి తంటాలుపడుతున్నది. ఈ రెండు రాష్ట్రాల్లో బలమైన నాయకుల పట్టు తగ్గించి మోడీ నేరుగా నడిపించడం కోసం వ్యూహం రచించారని ప్రచారం. ఇకపోతే చత్తీస్‌గఢ్‌లో కాంగ్రెస్ బలంగా ఉంది. భూపేంద్ర సింగ్ బాఘేల్ ప్రభుత్వం అయిదేళ్లు కొనసాగింది. బాఘేల్‌కు రైతుపక్షపాతి అనే పేరున్నా సమస్యలు కూడా చాలా వున్నాయి. మూడుసార్లు ఎన్నికైన రమణ్ సింగ్‌ను ఓడించారనే పేరున్నా కాంగ్రెస్‌లో అంతర్గత సవాళ్లు తక్కువ కాదు. టిఎస్ సింగ్‌దేవ్ పార్టీలో మరో నాయకుడుగా ముందుకొ స్తున్నారు. హిందూత్వ తరహాను ఏదో మేరకు భూపేంద్ర వ్యూహాత్మకంగా అమలు చేస్తారనే విమర్శ కూడా వుంది. ఆయన ఒబిసి కావడం, చత్తీస్‌గఢ్ ఆత్మగౌరవ నినాదం కలసి వస్తాయని కాంగ్రెస్ ఆశిస్తున్నది. ఎంఎల్ ఎలపై వ్యతిరేకత కూడా ప్రభావం చూపిస్తుంది. బిజెపికి రమణ్ సింగ్ ఏకైక ఆధారం. డబుల్ ఇంజన్‌సర్కార్ అయితే చత్తీస్‌గఢ్‌లో మౌలిక సదుపాయాల నిర్మాణం సాధ్యమనేది ఆ పార్టీ కీలక నినాదం. సర్వీస్ కమిషన్ అక్రమాలపై ఆరోపణలు హైకోర్టుదాకా వెళ్లడం, లిక్కర్‌స్కాం వంటివాటిని బిజెపి ప్రధానంగా ప్రచారంలో పెట్టింది. వరికి గిట్టుబాటు ధర విషయంలో వాగ్దాన భంగం,దక్షిణ బస్తర్ ఉత్తరాన సుర్గూజా ప్రాంతం బొగ్గగనుల ప్రాంతంవంటిచోట్ల పర్యావరణం, గిరిజన సంక్షేమం,తీవ్రవాదం రాష్ట్రంలో కీలకాంశాలుగా వున్నాయి.

## సంపాదకీయం

# ఐదు రాష్ట్రాల ఎన్నికలు కాంగ్రెస్, బిజెపిలకు పరీక్ష !

బుధవారం 18-10-2023
అయిదు రాష్ట్రాల శాసనసభ ఎన్నికలు అటు కాంగ్రెస్, ఇటు బిజెపికి కూడా ప్రతిష్టాత్మకం కానున్నాయి. ఈ రెండు పార్టీల భవిష్యత్‌కు ఈ ఎన్నికలు ఓ లిట్మస్ టెస్ట్ లాంటివి. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజల్లో మంచి మార్కులు కొట్టేసి అధికారంలోకి రావడానికి ఈ ఐదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు దోహదపడతాయనడంలో సందేహం లేదు. మోడీ తొమ్మిదిన్నరేళ్ల పాలనకు..గతంలో కాంగ్రెస్ పదేళ్ల పాలనకు బేరీజు వేసుకునే విధంగా ఇవి ఉండబోతున్నాయి. అయితే ప్రధానంగా ఇప్పుడున్న మోడీ ప్రభుత్వ పనితీరునే ప్రజలు అంచనా వేస్తారు. ఆయా రాష్ట్రాల్లో ఉన్న పాలక పార్టీల పాలనా తీరును కూడా ప్రజలు గమనిస్తున్నారు. రాజస్థాన్‌లో అక్కడి కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై తీవ్ర విమర్శలు చెలరేగుతున్నాయి. అక్కడ కాంగ్రెస్‌కు గడ్డు పరిస్థితులు తప్పవన్న సంకేతాలు అప్పుడే మొదలయ్యాయి. ఇక మధ్యప్రదేశ్‌లోనూ బిజెపికి పెద్దగా మార్కులు పడడం లేదు. ఛత్తీస్‌ఘడ్‌లో అటుఇటుగా పరిస్థితి ఉంది. తెలంగాణలో కెసిఆర్ కుటుంబ పాలన, నియంతృత్వ పోకడలపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత ఉంది. పదేళ్లుగా అధికారంలో ఉండడం కూడా కొంత వ్యతిరేకత కనిపిస్తోంది. అయితే కాంగ్రెస్ తీరు అంతకన్నా దరిద్రంగా ఉంటుందన్న భావనా ఉంది. ఈ క్రమంలో అటు ప్రాంతీయ పార్టీలకు, ఇటు జాతీయ పార్టీలకు కూడా ఈ ఎన్నికలు విషమ పరీక్షగానే చూడాలి. నవంబరు ఏడున మొదలై డిసెంబరు 3న ఫలితాల ప్రకటనతో ముగిసే ఈ ఎన్నికల ద్వారా ఎవరి భవిష్యత్ ఏంటన్నది తేలనుంది. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో సరళి ఎలా ఉండబోతుందో అన్న సంకేతాలను ఇవ్వనుంది. దీనికోసం దేశమంతా ఇప్పటినుంచే ఎదురుచూస్తున్నది. ఎప్రిల్ లేదా మేలో పార్లమెంటు ఎన్నికలు కూడా జరగాల్సి ఉన్నాయి. శాసనసభల, లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఒకే విధంగా వుండక పోయినా ఓటర్ల సరళి, పార్టీల పోకడలు అర్థం చేసుకోవడానికి ఉపయోగపడతాయి. ఈ అయిదు రాష్ట్రాల్లో కీలకమైన మూడు హిందీ రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన తెలంగాణలో కాంగ్రెస్ పరిస్థితి ఏంటన్నది కూడా తెలియనుంది. కాంగ్రెస్ బిజెపిలు మూడుచోట్ల , బిఆర్‌ఎస్ కాంగ్రెస్ ఒక చోట తలపడుతున్నాయి గనక దేశంలో కూడా ఈ ఫలితాలపై ఆసక్తి ఉంటుంది. మధ్యప్రదేశ్, రాజస్థాన్ రెండు చోట్ల బిజెపి, కాంగ్రెస్ లు అధికరాంలో ఉన్నాయి. మోడీ సర్కారు ఏకపక్ష పోకడలపై పరధానంగా ప్రచారం చేస్తున్నారు. రాజస్థాన్, మధ్యప్రదేశ్, చత్తీస్‌గఢ్‌లో మళ్లీ అధికారం కోసం బిజెపి ఎత్తులు వేస్తోంది. గతంలో ఈ మూడు రాష్ట్రాల్లో మూడూ కాంగ్రెసే గెలిచింది. ఒక్క మధ్యప్రదేశ్‌లో మాత్రం ఫిరాయింపులతో బిజెపి గద్దెనెక్కింది. రాజస్థాన్ లో అశోక్ గెహ్లాట్ ,చత్తీస్‌గఢ్‌లో భూపేష్ బాఘెల్ ఎలాంటి ఒడిదుడుకులు లేకుండా కొనసాగుతు న్నారు. తెలంగాణ ఎన్నికల్లో తమదే విజయం అని డాంబికాలు పలికినా,చాలా హడావుడి చేసిన బిజెపికి మునుగోడు దెబ్బ కొట్టింది. అయితే మారిన సమీకరణల్లో బిఆర్‌ఎస్ అధినేత ముఖ్యమంత్రి కెసిఆర్ తర్వాత కాలంలో బిజెపితో లోపాయకారిగా ఒప్పందం చేసుకున్నారన్న ప్రచారం సాగింది. కవిత లిక్కర్ కేసు నీరుగార్చడం, బండి సంజయ్‌ను తొలగించడం వంటివి ఈ వాదనకు బలం చేకూర్చాయి. విపక్షాల కూటమి ఇండియా కూడా కెసిఆర్‌ను దూరం పెట్టడం అనుమానాలకు బలం చేకూర్చింది. కవితపై ఢిల్లీ లిక్కర్ కేసులో నవంబర్ వరకూ ఊరట లభించింది. ఇప్పటికీ కెటిఆర్, హరీశ్‌రావు వంటివారు బిజెపిపై నిప్పులు కక్కుతున్నా అవన్నీ పైకి కనిపించేవేనని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి. మోడీ నిజామాబాద్ సభలో కెసిఆర్ ఒక దశలో ఎన్‌డిఎలోకి వస్తానని అనుమతి కోరితే తాను తిరస్కరించానని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్‌కు అధికారం రాకుండా చూడడం కోసం బిఆర్‌ఎస్, బిజెపిలు ఒక్కటయ్యాన్న ప్రచారం కూడా అంతే బలంగా ఉంది. వామపక్షాలతో సీట్ల సర్దుబాటు చర్చల సంకేతాలు పంపిన కెసిఆర్ ఏకపక్షంగా అభ్యర్థుల జాబితా ప్రకటించి అది ముగిసిపోయిందని చెప్పడంద్వారా విమర్శలకు బలం చేకూర్చారు. తెలంగాణలో రాజకీయ ఆర్థిక సమస్యలు చాలా వున్నాయి. ప్రధానంగా కెసిఆర్ నియంతృత్వ పోకడలు కూడా కాంగ్రెస్ పార్టీకి కలసి వచ్చే అంశం. పబ్లిక్ సర్వీస్ కమిషన్ అసమర్థత, నిరుద్యోగులతో చెలగాటం వంటివి కూడా ప్రజల్లో బాగా చర్చగా మారాయి. ఇకపోతే ఎపి తెలంగాణల విభజన సమస్యలను పరిష్కరించక పోగా జటిలం చేసి ప్రయోజనం పొందాలనుకోడం బిజెపి రాజకీయాలకు పరాకాష్టగా చూడాలి. సంక్షేమ పథకాలు ,తెలంగాణ సెంటిమెంట్ గట్టెక్కిస్తుందని బిఆర్‌ఎస్ భావిస్తుండగా కర్ణాటక తరహాలో ఇక్కడా గెలుస్తామని కాంగ్రెసు నమ్మకంగా వుంది. సర్వేలు ఏం చెప్పినా తెలంగాణ ఎన్నికల పోరాటం తీవ్రంగానే వుంటుందని తాజా ప్రచారాలను బట్టి అర్థం చేసుకోవచ్చు. మొత్తంగా ఆయా రాష్ట్రాల్లో ఏ పార్టీ ఎంతగా ప్రజల ఆదరణ పొందు తున్నది ముఖ్యం. మధ్యప్రదేశ్‌లో అధికారం నిలబెట్టుకోవడంతో పాటు,రాజస్థాన్, ఛత్తీస్‌ఘడ్‌లలో పాగా వేయడం బిజెపికి అవసరం. అలాగే తెలంగాణలో కనీసం ఓ ఐదారు సీట్లయినా సాధించగలగాలి. కాంగ్రెస్ పార్టీకి కూడా రాజస్థాన్, చత్తీస్‌ఘడ్‌లో అధికారం నిలుపుకోవాల్సి ఉంది. మధ్యప్రదేశ్‌లో పోయిన పరువు దక్కించుకోవాల్సి ఉంది. ఇక తెలంగాణలో కూడా కర్నాటక తరహాలో అధికారం చేపట్టగలగాలి. అప్పుడే రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆ పార్టీకి పోరాడే శక్తి వస్తుంది. లేకుంటే కాంగ్రెస్ ముక్త భారత్ నినాదాన్ని మోడీ మరింత బలంగా ముందుకు తీసుకెళతారు.